# నిపుణ



# 'వైద్యం కంటే విద్యే ప్రధానం'



పీఐఈ
డీఎస్సీ ప్రత్యేకం

**రూసో**

- ఇతడు చిన్నతనంలోనే తల్లిని కోల్పోయి బాధ్యతారహితమైన జీవితానికి అలవాటు పడి దేశ దిమ్మరిగా తిరిగాడు.
- రూసో ముఖ్య గ్రంథం- ఎమిలీ
- ఆనాటి సాంఘిక, మతశక్తులపై రూసో వ్యతిరేకతను ప్రదర్శించాడు.
- సంప్రదాయ విద్యావిధానానికి రూసో పూర్తి వ్యతిరేకి. శిశువులోని అంతర్గత శక్తులను పూర్తిగా అభివృద్ధి పరచడమే విద్య అని అన్నాడు.
- రూసో విద్యాలక్ష్యాలు- శారీరక అభివృద్ధి, ఇంద్రియ శిక్షణ, పరిసరాల జ్ఞానం, సహజాతాలు, కోరికలు
- మళ్లీ ప్రకృతిలోకి పోదాం (Go Back to Nature) అన్న రూసో ప్రకృతి వాది, ఆశయ వాది.
- ఇతని లక్ష్యాలు భావవాద తత్వానికి దగ్గరగా ఉంటాయి.
- విద్య గురించి పేర్కొంటూ మాటలు, సంజ్ఞలు ఇవేనా విద్య అని విమర్శిస్తూ మానసిక స్థితి ఆధారంగా పాఠ్యప్రణాళిక ఉండాలని దీన్ని శైశవ దశ, బాల్యం, కౌమార దశ, యవ్వన దశ అని నాలుగు దశలుగా విభజించారు.
- బోధనా పద్ధతుల్లో వ్యక్తిగత బోధనకు ప్రాముఖ్యం ఇస్తూ పని చేయడం ద్వారా నేర్చుకోవడం, ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్చుకోవడం కోసం అన్వేషణా పద్ధతులను సూచించాడు.
- నైతిక విద్యను ఉపన్యాస పద్ధతి ద్వారా బోధించడం కంటే ఉదాహరణలతో వివరించాలని చెప్పాడు.
- **స్త్రీ విద్య:** నీతి సూత్రాలను పరిరక్షించే శక్తి స్త్రీ అని పేర్కొన్నాడు.
- ఇతడు స్త్రీలకు ప్రత్యేక వ్యక్తిత్వాన్ని ఇవ్వలేదు.
- కుట్టుపని, ఎంబ్రాయిడరీ, మత సంబంధమైన విద్యను మాత్రమే సూచించాడు.

**ఫ్రోబెల్**

- 1826లో ఫ్రోబెల్ రచించిన మొదటి పుస్తకం- ది ఎడ్యుకేషన్ ఆఫ్ మ్యాన్
- 1827లో కిండర్‌గార్టెన్ పాఠశాల.
- ఫ్రోబెల్ భావవాది.
- ఇతడి తత్వం భిన్నత్వంలో ఏకత్వం, అభివృద్ధి సిద్ధాంతం అనే రెండు భావనలకు దారితీసింది.
- ఇతని దృష్టిలో మనసు, శరీరం, ఆత్మ వేర్వేరు కాదు.
- విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పునకు ఇతడు మూలపురుషుడు.
- అంతర దృష్టికి ప్రాధాన్యం ఇచ్చాడు.
- పాఠ్యప్రణాళికలో సామాన్య విజ్ఞాన శాస్త్రాలు, గణితం, భాష, సాహిత్యం, మత బోధన, కళలు.
- బోధనా పద్ధతుల్లో పిల్లలకు ఆట ఒక ముఖ్య అవసరం.
- క్రీడల ద్వారానే వారిలో ఆలోచనలను, భావాలను రేకెత్తించాలి.
- కిండర్‌గార్టెన్ పాఠశాలలో పాట, అభినయం, నిర్మాణం అనే మూడు విధాలు కలిపి బోధిస్తారు.
- బోధనలో బహుమతులను ప్రవేశపెట్టాడు.

**మరియా మాంటిస్సోరి**

- వైద్యం కంటే విద్యే ప్రధానమైన అవసరం అని పేర్కొన్నది.
- బుద్ధిమాంద్యులకు లోంబ్రసో, సెగ్విన్ వంటి పద్ధతులను ఉపయోగించింది.
- బుద్ధిమాంద్యతకు కారణం ఇంద్రియాలు సరిగ్గా పనిచేయకపోవడం
- విద్యావిధానం 4 దశల్లో జరుగుతుంది.
- **మొదటి దశ:** స్పర్శ, దృష్టి, శ్రవణం అనే మూడు ఇంద్రియాల శిక్షణ.
- **రెండో దశ:** కృత్యాల ద్వారా పిల్లలు వారి మానసిక ప్రగతికి అవసరమైన జ్ఞానాన్ని ఇంద్రియ శిక్షణ ద్వారా పొందుతారు. 64 రకాల వర్ణాలను వరుసక్రమంలో ఏర్పాటు చేస్తారు.
- **మూడో దశ:** దృశ్య, స్పర్శ, ఇంద్రియాలు, కండరాలకు శిక్షణ.
- **నాలుగో దశ:** ఆచరణాత్మక విధులతో కూడిన శిక్షణ.
- కఠినమైన కాలనిర్ణయ పట్టిక ఉండకూడదు.
- మాంటిస్సోరి ప్రత్యేక బోధనా పద్ధతిలో నిత్యజీవితానికి, ఇంద్రియ శిక్షణకు, బోధనోపకరణాలకు సంబంధించినవి.

**విద్యాహక్కు చట్టం (RTE Act) 2009**

- భారత రాజ్యాంగంలో 45వ అధికరణలో ఆదేశిక సూత్రాలను అనుసరించి 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గలవారికి ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అని పేర్కొన్నారు.
- ఇది సక్రమంగా అమలు కాకపోవడంతో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) విద్యాహక్కు అని పేర్కొన్నారు.
- ఈ హక్కుకు చట్టబద్ధత కల్పించడం కోసం కింది 10 ప్రధాన లక్ష్యాలతో పార్లమెంట్‌లో బిల్లుగా ప్రవేశ పెట్టారు. అవి..
  1) 6-14 సంవత్సరాల వారందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య
  2) రాష్ట్రాలకు బాధ్యత
- 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 1976లో విద్యను ఉమ్మడిగా ప్రకటించారు. ఉమ్మడి (కేంద్రం+రాష్ట్రం అంశాలు 47.
  3) ఉపాధ్యాయులకు బాధ్యత
  4) రాజ్యాంగాన్ని అనుసరించి సిలబస్
  5) నాణ్యతతో కూడిన విద్య
  6) సమాజంపై బాధ్యతతో కూడిన దృష్టి
- ఈ చట్టంపై అవగాహన కోసం నందితాదాస్ ప్రముఖ ప్రచారకర్తగా ROLL CALL (మేల్కొలుపు) అనే షార్ట్‌ఫిలింను రూపొందించారు.
7) విద్యార్థి అడ్మిషన్ సమయంలో పాలనా సంబంధ ఇబ్బందులకు గురి చేయరాదు (నమోదుకు ప్రాధాన్యం).
8) అడ్మిషన్ సమయంలో క్యాపిటేషన్/ డొనేషన్ వసూలు చేయరాదు, ప్రవేశ పరీక్షలు నిర్వహించరాదు.
9) అడ్మిషన్ సమయంలో తల్లిదండ్రులు స్క్రీనింగ్ ఎగ్జామ్‌కు హాజరు కాకుండా చూడాలి.
10) ఈ చట్టం అమలు జరిగిన 3 సంవత్సరాల్లోపు నైబర్‌హుడ్ అందుబాటు పాఠశాలలు ఏర్పాటుకు ప్రభుత్వాలు/ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి.

- అందుబాటు అంటే..
  కి.మీ. పరిధిలో 1 నుంచి 5 వరకు తరగతులు
  3 కి.మీ. పరిధిలో 6 నుంచి 8 వరకు తరగతులు
- 2005 నుంచి పార్లమెంటులో చర్చించగా, 2009, జూలై 20న రాజ్యసభ, ఆగస్టు 4న లోక్‌సభ, ఆగస్టు 26న రాష్ట్రపతి ఆమోదించడంతో దీన్ని ఆర్‌టీఈ యాక్ట్-2009గా 2010, ఏప్రిల్ 1 నుంచి జమ్మూకశ్మీర్‌ను మినహాయించి భారతదేశం మొత్తానికి వర్తింపజేశారు.
- ఈ చట్టం మొత్తం 7 అధ్యాయాలుగా ఉంది.

**అధ్యాయం-1**

ప్రాథమిక అంశాలు

1) 1(1)- ఆర్‌టీఈ యాక్ట్-2009
2) 1(2)- జమ్మూకశ్మీర్
3) 2(ఎ)- సముచిత ప్రభుత్వం- కేంద్రాలు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు
4) 2(బి)- క్యాపిటేషన్ ఫీజు/ డొనేషన్. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజును మించి వసూలు చేసేది
5) 2(సి)- పిల్లలు 6-14 సంవత్సరాలు
6) 2(డి)- అణగారిన వర్గం (ఎస్సీ, ఎస్టీ, అనాథలు, వీధి బాలలు, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు)
7) 2(ఇ)- బలహీన వర్గం (బీసీ, మైనారిటీలు, వార్షిక ఆదాయం రూ.60 వేల కంటే తక్కువ కలిగిన ఓపెన్ క్యాటగిరీ-ఓసీ)
8) 2(ఎఫ్)- ప్రాథమిక విద్య- 1 నుంచి 8వ తరగతి వరకు
9) 2(జి)- సంరక్షకులు - తల్లిదండ్రులు, కోర్టు ద్వారా నియమించినవారు (కేర్‌టేకర్స్)
10) 2(హెచ్)- స్థానిక ప్రభుత్వం- మున్సిపాలిటీ, జిల్లాపరిషత్, పంచాయతీలు, స్థానిక అధికారులుగా కలెక్టర్, డీఈవో, ఎంఈవో, సర్పంచ్, హెచ్‌ఎం, టీచర్ తదితరులు
11) 2(ఐ)- కేంద్ర స్థాయిలో విద్యాహక్కు చట్టం పర్యవేక్షణ బాధ్యతలు కలిగిన సంస్థ

- ఎన్‌సీపీసీఆర్- పర్యవేక్షణ సంస్థ. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్ (ఎన్‌సీపీసీఆర్), జాతీయ బాలల హక్కుల పరిరక్షణ సమితి- 2007లో (బాలల హక్కుల చట్టం- 2005ను అనుసరించి) ఏర్పాటు చేశారు.
- ఎన్‌సీపీసీఆర్‌ను అనుసరించి బాలలు అంటే 0-18 సంవత్సరాల వయస్సుగలవారు. దీనికి మొదటి చైర్‌పర్సన్ రామన్ మెగసెసె అవార్డు గ్రహీత శాంతాసిన్హా. ఈమె గతంలో రంగారెడ్డి జిల్లా శంకరంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎంవీ (మామిడిపూడి వెంకటరంగయ్య) ఫౌండేషన్‌కు వ్యవస్థాపక కార్యదర్శిగా వ్యవహరించారు.
- ఈ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన.

12) 2(ఎం)- షెడ్యూల్. ఈ చట్టానికి చివరలో అనుబంధంగా చేర్చారు. షెడ్యూల్‌లో ఉండేవి ఉపాధ్యాయ, విద్యార్థి, నిష్పత్తి, పాఠశాల పనిదినాలు.
13) 2(ఎన్)- పాఠశాల. ఇది 4 రకాలు.
  N1- గవర్నమెంట్ స్కూల్స్
  N2- ఎయిడెడ్
  N3- నిర్దిష్ట కేటగిరీ
  N4- ప్రైవేట్ స్కూల్స్
14) 2(పి)- నిర్దిష్ట కేటగిరీ అంటే కేంద్రీయ, నవోదయ, సైనిక, కేజీబీవీ, సాంఘిక సంక్షేమ, ఎస్సీ సంక్షేమ, ఎస్టీ సంక్షేమ, రెసిడెన్షియల్ పాఠశాలలు, టీఎస్ఎస్ఎస్ (తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్స్)
15) 2(క్యు)- రాష్ట్ర స్థాయిలో విద్యాహక్కు చట్టం పర్యవేక్షణ బాధ్యతలు కలిగిన సంస్థ- ఎస్‌సీపీసీఆర్

- ఈ చట్టం అమలు జరిగిన 6 నెలల్లోపు రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాహక్కు పరిరక్షణ అథారిటీని ఏర్పాటు చేస్తుంది. ఇది ఎస్‌సీపీసీఆర్ ఏర్పడే వరకు అమల్లో ఉంటుంది. దీనిలో ఒక చైర్మన్, నలుగురు సభ్యులు ఉంటారు.
- **చైర్మన్-** విద్యావిషయకంగా పేరుపొందిన వ్యక్తి లేదా హైకోర్టు న్యాయమూర్తి లేదా బాలల హక్కుల కోసం కృషి చేసిన వ్యక్తి.
- **సభ్యులు-** విద్యారంగం, శిశు సంరక్షణ, అభివృద్ధి, బాలనేరస్థుల రంగం, బాలకార్మికుల నిర్మూలన, చైల్డ్ సైకాలజీ లేదా సోషియాలజీ, న్యాయవాద వృత్తికి సంబంధించినవారు.

**అధ్యాయం-2**

**ఉచిత నిర్బంధ విద్యాహక్కు**

1) సెక్షన్-3- N1, N2 పాఠశాలలో అన్ని వర్గాల వారు ప్రాథమిక విద్య ఉచితంగా పూర్తిచేసుకోవచ్చు.
2) సెక్షన్-4- వయస్సుకు తగిన తరగతిలో నేరుగా ప్రవేశం

- ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ అందించాలి
- ఏదైనా కారణం వల్ల 14 సంవత్సరాల్లోపు ప్రాథమిక విద్య పూర్తికాకపోతే ఆ తర్వాత కూడా ఉచిత విద్యకు అర్హులే.

3) సెక్షన్-5- టీసీ అడిగే హక్కు

- విద్యార్థి తన ప్రాథమిక విద్య పూర్తిచేసుకోవడానికి జిల్లా బయటకు, రాష్ట్రం బయటకు కూడా ట్రాన్స్‌ఫర్ కోరుకోవచ్చు. N1, N2 పాఠశాలలకు మాత్రమే దీని కోసం టీసీ కారణం కారాదు. సమస్య ఎదురైతే స్థానిక అధికారికి ఫిర్యాదు చేయాలి.

**అధ్యాయం-3**

- సముచిత ప్రభుత్వం- స్థానిక ప్రభుత్వం, సంరక్షకులు విధులు

1) సెక్షన్-6- కి.మీ. పరిధిలో పాఠశాల ఏర్పాటుకు అన్ని ప్రభుత్వాలు కృషి చేయాలి.

- కనీసం 20 మంది పిల్లలు ఉన్నప్పుడు మాత్రమే కిలోమీటర్‌లో పాఠశాల ఉండాలి.

2) సెక్షన్-7- ఈ చట్టం సక్రమంగా అమలుపరచడానికి నిధులు సమకూర్చుకోవాల్సిన బాధ్యత కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలదే.

**కేంద్రప్రభుత్వ ప్రత్యేక నిధులు**

- మూలధన, ఆవర్తన, వ్యయ అంచనాలను కేంద్రం మాత్రమే నిర్ణయిస్తుంది.
- ఉపాధ్యాయ విద్యా ప్రమాణాలను రూపకల్పన చేస్తుంది (ఎన్‌సీటీఈ).
- కరిక్యులం రూపకల్పన, అభివృద్ధి పాఠశాల విద్యకు ఎన్‌సీఈఆర్‌టీ/ కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత.
- రాష్ట్రాలు ప్రణాళిక అభివృద్ధిలో కేంద్రం సాంకేతిక సహాయం చేయాలి.

3) సెక్షన్-8- సముచిత ప్రభుత్వం, విధులు- కేంద్ర/ రాష్ట్రం
4) సెక్షన్-9- స్థానిక ప్రభుత్వ విధులు- జిల్లా/ మున్సిపాలిటీ

- నిర్బంధ విద్యను అందించాలి. ఉపాధ్యాయులకు శిక్షణ.

**నోట్-1:** సముచిత ప్రభుత్వాలు (కేంద్రం, రాష్ట్రం) అకడమిక్ క్యాలెండర్ రూపకల్పన, కొత్త కొత్త కోర్సుల రూపకల్పన.

**నోట్-2:** స్థానిక ప్రభుత్వాలు పాఠశాలకు చేరని పిల్లల వివరాల సేకరణ, వలస కుటుంబాల పిల్లలకు అడ్మిషన్‌లో ప్రాధాన్యం పిల్లల రికార్డుల నిర్వహణ, అకడమిక్ క్యాలెండర్ అభివృద్ధి చేసుకునే బాధ్యత.

5) సెక్షన్-10- పాఠశాలలో చేర్చడం సంరక్షకుల బాధ్యత.
6) సెక్షన్-11- ప్రీ స్కూల్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం ప్రాథమిక విద్యకు సంసిద్ధతను చేయడం

దుర్గాప్రసాద్
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### అసిస్టెంట్ కమాండెంట్లు

**సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్‌)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటనను యూపీఎస్సీ విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 506
- **పోస్టులు:** అసిస్టెంట్ కమాండెంట్
- **దళాల వారీగా..** బీఎస్ఎఫ్-186, సీఆర్‌పీఎఫ్-120, సీఐఎస్ఎఫ్-100, ఐటీబీపీ-58, ఎస్ఎస్‌బీ-42 ఖాళీలు ఉన్నాయి.
- **అర్హతలు:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత, 20-25 ఏండ్ల మధ్య ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 14
- **వెబ్‌సైట్:** https://upsc.gov.in

### యూపీఎస్సీ..

**కేంద్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 17
- **పోస్టులు:** అసిస్టెంట్ డైరెక్టర్, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ మైన్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 16
- **వెబ్‌సైట్:** https://www.upsconline.nic.in

### ఎన్ఐఎన్‌లో..

**హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 13
- **పోస్టులు:** జూనియర్ మెడికల్ ఆఫీసర్, సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ వర్కర్
- **ఎంపిక:** ఇంటర్వ్యూ
- **ఇంటర్వ్యూ తేదీలు:** మే 13, 14
- **వెబ్‌సైట్:** https://main.icmr.nic.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: ఎకనామిక్స్, సోషియాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# పిల్లల ఉద్వేగ వికాస పెంపుదలకు తల్లిదండ్రులు చేయాల్సిన పని?



టెట్ ప్రత్యేకం
సైకాలజీ
వికాస రకాలు

**1. మంద గమనంతో కొనసాగే వికాసం?**
1) భౌతిక 2) మానసిక
3) సాంఘిక 4) నైతిక

**2. కింది ఏ రెండు వికాసాలు స్వభావరీత్యా పరస్పర వ్యతిరేకాలు?**
1) శారీరక, మానసిక
2) ఉద్వేగ, నైతిక
3) మానసిక 4) శారీరక, నైతిక

**3. క్రీడల వల్ల కలిగే వికాసం?**
1) నైతిక 2) మానసిక
3) శారీరక 4) పైవన్నీ

**4. పుట్టుకతో శిశువులో గల సాధారణ వికాసం ఉత్తేజం అయిన దేని రూపాంతరం?**
1) విసుగు 2) కోపం
3) సాధారణ ఉద్రిక్తత
4) ఆహ్లాదం

**5. శిశువులో ప్రేమ అనే ఉద్వేగం పరంగా సరైనది?**
1) చిన్న పిల్లల పట్ల మొదట ప్రేమ ఏర్పడుతుంది
2) పెద్దలపై ప్రేమ ఏర్పడుతుంది
3) ప్రకృతి పట్ల ఏర్పడుతుంది
4) 1, 2 ఏదైనా కావచ్చు

**6. మంద బుద్ధుల్లో నైతిక వికాసం తక్కువ, దీని పరంగా సరైన ప్రవచనం?**
1) నైతిక వికాసంపై ప్రజ్ఞా వికాస ప్రభావం ఉంటుంది
2) వికాసాలు పరస్పర ఆధారితాలని బలపరుస్తుంది
3) నైతిక వికాసం వ్యక్తిలోని అంతరాత్మ వృద్ధిగా ఫ్రాయిడ్ తెలిపాడు అయితే దీని స్థాయి మందబుద్ధుల్లో తక్కువ
4) పైవన్నీ సరైనవే

**7. జ్ఞానేంద్రియ వికాసంతో ప్రారంభమయ్యే వికాసం?**
1) భౌతిక 2) ఉద్వేగ
3) మానసిక 4) సాంఘిక

**8. పాఠశాలలో ఉపాధ్యాయుడు ఏ క్రీడకు ప్రాధాన్యం ఇవ్వాలి?**
1) ఏకాంత 2) సమాంతర
3) సాంఘిక 4) పైవన్నీ

**9. పాఠశాలకు వచ్చిన తొలి రోజుల్లో పిల్లలు ఆటల పట్ల అసూయను, పోటీని ప్రదర్శిస్తున్నారు, మనో వైజ్ఞానికంగా దీనిపై నీ స్పందన?**
1) దీన్ని ప్రారంభంలోనే తీసివేయాలి
2) ఇది ఉద్వేగ వికాసంలో వాంఛిత పరిణామం
3) ఉత్తర బాల్య దశలో ఇది సాధారణ లక్షణం
4) 2, 3

**10. పూర్వ కౌమార దశలో అస్థిర ఉద్వేగాలు ఉంటాయి?**
ఎ. ఉద్వేగ వికాసంలో ఇది కూడా ఒక సాధారణ ఘట్టమే
బి. ఎన్‌సీసీ లాంటి కృత్యాల ద్వారా వీటిని నిర్మాణాత్మకంగా పోషించవచ్చు
సి. ఇది భౌతిక వికాసానికి కూడా దారి తీస్తుంది
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, సి

**11. ప్రధానోపాధ్యాయుడు టైం టేబుల్‌ను తయారు చేయటంలో కింది ఏ వికాసానికి ప్రాధాన్యాన్ని ఇవ్వాలి?**
1) భౌతిక 2) మానసిక
3) ఉద్వేగ, నైతిక 4) పైవన్నీ

**12. టైం టేబుల్ నిర్మాణంలో వికాస సమగ్రత తెలుపబడుతుంది, ఎలాగంటే?**
ఎ. వ్యాయామ విద్యకు కేటాయించే పీరియడ్ వల్ల భౌతిక వికాసం
బి. లైబ్రరీ వినియోగం వల్ల వికాసం
సి. ప్రాజెక్టు కార్యక్రమాల వల్ల నైతిక వికాసం
డి. ప్రార్థనా సమావేశంతో నైతిక వికాసం
1) ఎ, డి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, డి

**13. ప్రస్తుత విద్యా విధానంలో పిల్లలు ఒత్తిడికి లోనవడానికి ప్రధాన కారణం?**
ఎ. సహపాఠ్య, పాఠ్యేతర కృత్యాల్లో అన్ని వికాసాలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం
బి. తల్లిదండ్రుల సాధనా కాంక్షను పిల్లలకు అన్వయించడం
సి. బోధనలో విషయ సహజత్వం కంటే పరీక్ష నిష్పాదనపై దృష్టి సారించడం
డి. పాఠశాల దశలో సహజంగానే ఒత్తిడి కలిగి ఉండటం
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి, డి

**14. పిల్లల ఉద్వేగ వికాస పెంపుదలకు తల్లిదండ్రులు చేయాల్సిన పని?**
ఎ. జట్టు కృత్యాలను ప్రోత్సహించరాదు
బి. పాఠశాలలో ప్రాజెక్టు కృత్యాలను ప్రోత్సహించాలి
సి. పిల్లల చేత పాత్ర పోషణ చేయించాలి
1) ఎ, సి 2) బి
3) బి, సి 4) సి

**15. వ్యాకులత అధికంగా గల శిశువులో నిద్రలేమి, జీర్ణ సంబంధ సమస్యలు వచ్చాయి, దీన్ని ఏ విధంగా వ్యాఖ్యానించవచ్చు?**
ఎ. శారీరక వికాస ప్రభావం ఉద్వేగ వికాసంపై ఉంటుంది
బి. ఇది ఒక పరస్పర చర్య
సి. ఇది పరస్పర ఆధారితం లేదా సంబంధం
డి. వ్యక్తిలోని ఉద్వేగాల ప్రభావం శారీరకంగా ఉంటుందనడానికి నిదర్శనం
1) ఎ, సి, డి 2) ఎ, బి, డి
3) సి, డి 4) బి, డి

**16. అనారోగ్యం గల గర్భిణి దీర్ఘకాలంగా వాడిన మందుల ప్రభావం వల్ల జన్మించిన శిశువులో అవాంఛిత మార్పులు కనిపించాయి, దీన్ని చర్చించే అంశం?**
ఎ. వికాసంపై అనువంశిక ప్రభావం
బి. వికాస దశలు
సి. వికాసంపై పరిసర ప్రభావం
డి. విద్యా మనో విజ్ఞాన శాస్త్రం
1) బి, సి 2) సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, డి

**17. సబ్జెక్టుపై పట్టు గల ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో విషయేతర అంశాలకు ప్రాధాన్యతనివ్వ సమయాన్ని వృథా చేయకుండా సంపూర్ణ ఆధిపత్యంతో నిర్దేశక శైలిలో పాఠ్యాంశాలు బోధిస్తాడు, దీనివల్ల ప్రతిభావంతులు సంతృప్తి చెందినప్పటికి సగటు, తక్కువ ప్రజ్ఞ కలవారు ఆ తరగతిలో ఒత్తిడి చెందుతున్నారు, దీనిపై నీ స్పందన?**
ఎ. టీచర్ సమర్థతను గ్రహించే స్థితిలో విద్యార్థులు లేరు
బి. వైషమ్య బోధనా విధానాన్ని పాటించడంలో ఉపాధ్యాయుడు సమర్థుడు
సి. మానసిక వికాసాన్ని పెంచడానికి ముందు సహజ వాతావరణంతో ఉద్వేగాలను నియంత్రించటం చాలా కీలకం, కానీ అది జరగలేదు
డి. కాలయాపన చేయొద్దని టీచర్ గ్రహించడం అభినందనీయం
1) సి, డి 2) సి
3) బి, సి 4) బి, డి

**18. అన్ని రకాల వికాసాలను పెంచడంలో అతి కీలకమైన పాత్ర పోషించేది?**
1) పుస్తక పఠనం
2) క్రీడలు
3) నాటకీకరణ, ప్రాజెక్టులు
4) ఉపన్యాసాలు, చర్చలు

**19. తరగతి కొనసాగే అంతసేపు ఒక ఉపాధ్యాయుడు చక్కటి చిరునవ్వుతోనే బోధిస్తున్నాడు, ఇది?**
1) విద్యార్థుల ఏకాగ్రతను సిద్ధం చేసే ఎత్తుగడ
2) అసందర్భ చిరునవ్వుతో ఏకాగ్రత భగ్నం అవుతుంది
3) సహజ వాతావరణాన్ని ఏర్పరుస్తున్నాడు 4) 1, 3

**20. ఉపాధ్యాయుడు తరగతి గదిలో చిరునవ్వుతో రావాలి, దీనికి కారణం?**
1) ఉపాధ్యాయుల పరంగా ఇది రాజ్యాంగ నిబంధన
2) విద్యార్థుల్లో సానుకూల ఉద్వేగాన్ని కల్పించి 'మన' అనే భావన కల్పించడానికి
3) ఉపాధ్యాయ వృత్తి, ప్రవర్తనా నియమావళిలో అది అంతర్భాగం
4) 2, 3

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 4 | 3. 1 | 4. 3 |
| 5. 2 | 6. 4 | 7. 3 | 8. 3 |
| 9. 4 | 10. 3 | 11. 4 | 12. 1 |
| 13. 2 | 14. 4 | 15. 3 | 16. 1 |
| 17. 2 | 18. 2 | 19. 2 | 20. 4 |

**1. అనువంశిక లక్షణాలు ఎవరి నుంచి తర్వాత తరానికి అందుతాయి?**
1) తాత ముత్తాతలు
2) తల్లిదండ్రులు
3) జాతులు, తెగలు 4) పైవన్నీ

**2. అనువంశిక లక్షణాలు పూర్వీకుల నుంచి కొత్త తరానికి ఏ మాధ్యమాల ద్వారా చేరుతాయి?**
1) అవయవాలు 2) జన్యువులు
3) కణాలు 4) హార్మోన్లు

**3. క్రోమోజోమ్ అనేది క్రోమో, జోమో అనే రెండు పదాల నుంచి వచ్చింది, ఇవి ఏ భాషా పదాలు?**
1) గ్రీకు 2) ఫ్రెంచి
3) లాటిన్ 4) జర్మనీ

**4. క్రోమోజోమ్‌లు, జన్యువులు ఉండే ప్రదేశాలు వరుసగా?**
1) కేంద్రకం, లోకస్
2) లోకస్, కేంద్రకం
3) కేంద్రకం, ప్లాస్మా ద్రవం
4) కణ ద్రవం, కేంద్రక ద్రవం

**5. మానవునిలో శారీరక, లైంగిక క్రోమోజోమ్‌ల జతలు వరుసగా?**
1) 23, 1 2) 22, 1
3) 22, 2 4) ఏదీకాదు

**6. ఆటోజోమ్స్, అల్లోసోమ్స్ చూపే లక్షణాలు వరుసగా?**
1) లైంగిక, శారీరక లక్షణాలు
2) శారీరక లక్షణాలు
3) శారీరక, లైంగిక లక్షణాలు
4) లైంగిక లక్షణాలు

**7. సజాతీయ అల్లోసోమ్స్ ఎవరిలో ఉంటాయి?**
1) స్త్రీలు 2) పురుషులు
3) ఇద్దరు 4) చెప్పలేం

**8. ఆటోజోమ్‌ల జత ఎవరిలో సజాతీయంగా ఉంటుంది?**
1) స్త్రీ 2) పురుషులు
3) ఇద్దరు 4) చెప్పలేం

**9. 'జీన్' అనే పదానికి మూల పదం అయిన 'పాంజన్' అనేది ఏ భాషా పదం?**
1) జర్మన్ 2) గ్రీకు
3) లాటిన్ 4) ఫ్రెంచ్

**10. ఒకే నిర్దిష్ట లక్షణాన్ని అనేక జన్యువులు నిర్ణయించడాన్ని ఏమంటారు?**
1) ఉత్పరివర్తన సిద్ధాంతం
2) బహుజన్యత్వం
3) జన్యు సిద్ధాంతం
4) వైవిధ్య సిద్ధాంతం

**11. కేంద్రకంలో DNA ఏ ఆకారంలో ఉంటుందని క్రిక్ తెలిపాడు?**
1) నిచ్చెన ఆకారం
2) రెండు నిచ్చెనల విడి ఆకారం
3) మెలి తిరిగిన రెండు నిచ్చెనల ఆకారం
4) బంగ్ల ఆకారం

**12. ఆటోజోమ్‌లపై సుమారు ఎన్ని జన్యువులు ఉంటాయి?**
1) 20 వేలు
2) అధికంగా 200 వరకు
3) సుమారు 2 వేల వరకు
4) చెప్పలేం

**13. X క్రోమోజోమ్‌పై గల జన్యువుల సంఖ్య?**
1) సుమారు 30
2) సుమారు 3 వేలు
3) సుమారు 300 పైన
4 1

**14. మానవ జీవితంలో ముఖ్యమైన ఘట్టం?**
1) ఫలదీకరణం
2) పరాగ సంపర్కం
3) శైశవ దశ
4) జననం

**15. మానవునిలో సజాతీయ క్రోమోజోమ్‌లు ఏవి?**
1) X క్రోమోజోమ్‌లు
2) Y క్రోమోజోమ్‌లు
3) అల్లోజోమ్‌లు (లైంగిక క్రో.)
4) ఆటోజోమ్‌లు (శారీరక క్రో.)

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 2 | 3. 1 | 4.1 |
| 5. 2 | 6. 3 | 7. 1 | 8. 3 |
| 9.1 | 10.2 | 11.3 | 12.3 |
| 13.3 | 14.1 | 15.4 | |

పంతులు మధుబాబు
స్కూల్ అసిస్టెంట్
జడ్‌పీహెచ్ఎస్
వెలువర్తి, మం.వలిగొండ
యాదాద్రి భువనగిరి జిల్లా
9110307773

